విత్తన గణపతుల పంపిణీ

- **ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్**

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్ నేతృత్వంలో గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా గురువారం హైదారాబాద్‌లో విత్తన గణేశ్ విగ్రహాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తన గణపతులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. విత్తన విగ్రహాలను స్వచ్ఛమైన మట్టి, కోకోపీట్ లేదా కోకో పౌడర్‌తో వివిధ రకాల విత్తనాలతో తయారుచేసినట్టు చెప్పారు. పూజ అనంతరం ఈ విగ్రహాలను మట్టిలో లేదా పెద్ద కుండలో ఉంచితే, కొన్ని రోజుల తర్వాత విత్తనాలు మొలకెత్తుతాయని వివరించారు. నిర్దిష్ట పరిమాణంలోకి వచ్చిన తర్వాత వాటిని తిరిగి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు లేదా పార్కుల్లో మట్టిలో నాటవచ్చని తెలిపారు. పర్యావరణ, ఆరోగ్య ప్రయోజనాల కోసం చింతపండు, వేప వంటి చెట్లను ఎక్కువగా పెంచాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన సలహా మేరకు విత్తన గణపతి విగ్రహాలను ప్రతి ఏటా పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. విత్తన గణపతి కార్యక్రమంలో భాగంగా ఔషధ విలువలు కలిగిన మొక్కలను నాటేలా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, రాఘవ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2018లో గ్రీన్ చాలెంజ్ ప్రారంభం

తెలంగాణలో గ్రీన్ కవర్‌ను మెరుగుపరచడానికి 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమం స్ఫూర్తితో 2018లో గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు అమితాబ్‌బచ్చన్, సంజయ్ దత్, అజయ్‌దేవగన్, కృష్ణ, చిరంజీవి, పవన్‌కల్యాణ్, సచిన్ టెండూల్కర్, పుల్లెల గోపీచంద్, సానియా గోపీచంద్, పీవీ సింధు, నాగార్జున, ప్రభాస్, మహేశ్ బాబు, రాజమౌళి, సమంత, శృతిహాసన్, శ్రద్ధాకపూర్ వంటి ప్రముఖులు పాల్గొని మొక్కలు నాటారు. కొంతమంది ప్రముఖులు అడవులను దత్తత సైతం తీసుకున్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమాన్ని మరింతగా విస్తరించి ప్రముఖుల పుట్టిన రోజులు, బీఆర్ఎస్ నేతల బర్త్ డే, వివాహ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

- **ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల స్వీకరణ**

రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న తాడూరి సంపత్‌కుమార్, పెసర ప్రభాకర్‌రెడ్డి

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు తాడూరి సంపత్‌కుమార్, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్‌రెడ్డి.

- గంభీరావుపేట/ఖమ్మం ఎడ్యుకేషన్

సుభాన్ హీరో.. సర్కార్ జీరో

- **తొమ్మిది మందిని కాపాడి జేసీబీ డ్రైవర్ హీరో అయిండు**
- **ఖమ్మంలో ముగ్గురు మంత్రులు జీరో అయిండ్రు**
- **కేసీఆర్ ఒక వ్యవస్థ**
- **మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**

తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్వీ నేత తుంగ బాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : పక్కరాష్ట్రం నుంచి వచ్చిన రోజువారీ కూలీ, జేసీబీ డ్రైవర్ సుభాన్‌ఖాన్ తొమ్మిది మందిని కాపాడి హీరో అయితే, ఒక్కరినీ కాపాడలేక ఖమ్మంలో ప్రభుత్వం, ముగ్గురు మంత్రులు జీరో అయ్యారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. 'క్యాబినెట్‌లో మిగిలిన ఆరు మంత్రి పదవులు భర్తీ చేసినప్పుడు సుభాన్ లాంటి దృఢమైన వ్యక్తిని మంత్రిగా పెట్టుకోండి.. ప్రజలకు ధైర్యాన్నిస్తారు' అని చురకలంటించారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, బాధిత రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నాలుగైదు హెలికాప్టర్లు వాడిన కాంగ్రెస్ పార్టీ, వరదలో కొట్టుకుపోతున్న ప్రజలను రక్షించేందుకు ఒక్క హెలికాప్టర్‌ను కూడా ఎందుకు సమకూర్చుకోలేకపోయిందని నిలదీశారు. దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్వీ నేత తుంగ బాలుతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొదటి రెండు రోజుల పాటు వరదలను ప్రభుత్వం అస్సలు పట్టించుకోలేదని, మూడో రోజు తీరిగ్గా సీఎం బయలుదేరినా, ప్రతిపక్ష నేతను విమర్శించేందుకే వెళ్లినట్టున్నదని ఎద్దేవాచేశారు. వరద బాధితులకు సాయం గురించి అధికారులతో సమావేశం పెట్టి ప్రతిపక్షాన్ని నిందించడం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కనిపించడం లేదనడం ఆశ్చర్యంగా ఉన్నదని, కేసీఆర్ అంటే వ్యక్తి కాదు.. వ్యవస్థ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రతి అభివృద్ధిలో, నీటిలో, పంటల్లో కేసీఆర్ ఉంటారని చెప్పారు. ఖమ్మంలో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు, నేతలు ప్రజలకు సాయం చేయడంలో ముందున్నారని తెలిపారు. విపత్కర పరిస్థితులు, ప్రజలు అపత్కాలంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు మానవీయ కోణంలో పనిచేయాలని నిరంజన్‌రెడ్డి సూచించారు. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వానికి ఆ కోణం లేదని మండిపడ్డారు. వరద బాధితులు హాహాకారాలు చేస్తుంటే మంత్రులు, సీఎం తలోరకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక్కడ సరిగా పని చేయకుండా ప్రధాని రాక కోసం ఎదురు చూస్తున్నారని ఎద్దేవాచేశారు. హైదరాబాద్ నుంచి కదలకుండానే వరద ప్రాంతాలను పీఎం సందర్శించాలని సీఎం చెప్పడం ఆశ్చర్యంగా ఉన్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్‌లో రాష్ట్రానికి రాసిన లేఖలో ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు రూ.1,300 కోట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపిందని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను రాష్ట్రం పంపలేదని చెప్పిందని మండిపడ్డారు.

తిట్టడానికో మంత్రిని పెట్టుకోండి

చేరికలకు ప్రత్యేకంగా రెవెన్యూ మంత్రిని పెట్టిన కాంగ్రెస్, ప్రతిపక్షాలను తిట్టేందుకూ ఓ మంత్రిని పెట్టుకోవాలని నిరంజన్‌రెడ్డి చురకలంటించారు. పరామర్శకు సీఎం.. జీపులో నిలబడి చేతులు ఊపుతూవెళ్తారా అని విమర్శించారు. పాలమూరు బిడ్డ సీఎం అయి 9 నెలలైనా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను చూడలేదని, నీటిపారుదలశాఖ మంత్రి కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. 40 రోజులు కష్టపడితే నాలుగు రిజర్వాయర్లు నింపే అవకాశం ఉండేదని, అందులోనూ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ప్రజల దృష్టి మరల్చేందుకే 'హైడ్రా'మాలు

- **ఎస్ఎన్‌డీపీ చర్యలతోనే హైదరాబాద్ సురక్షితం**
- **బీఆర్ఎస్ నేత పుట్ట విష్ణువర్ధన్‌రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : హైడ్రా చర్యల వల్ల ముంపు తగ్గిందని సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యంగా మాట్లాడారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్ఎన్‌డీపీ (వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం)తోనే హైదరాబాద్ సురక్షితంగా ఉన్నదని బీఆర్ఎస్ నేత పుట్ట విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా తీసుకున్న చర్యలతోనే హైదరాబాద్‌లో ముంపు తగ్గిందని గుర్తుచేశారు. గురువారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లో రెండు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు అందుబాటులో ఉన్నట్టు కేంద్ర హోంశాఖ లేఖ ద్వారా తెలిసిందని, అయినా వాటిని ఖమ్మం వరదల సందర్భంగా వాడుకోని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్‌దని దుయ్యబట్టారు. జేసీబీ డ్రైవర్ సుభాన్‌ఖాన్ సాహసం వల్ల బాధితుల ప్రాణాలు నిలబడ్డాయి తప్ప రేవంత్ సర్కార్ వల్ల కాదనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రాతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. 2020లో హైదరాబాద్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేసినప్పుడే కేటీఆర్‌కు నాలాల విస్తరణ ఆలోచన రాగా నవంబర్‌లోనే ఎస్ఎన్‌డీపీ జీవో తెచ్చి మొదటి విడతలో రూ.980 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. ఆ పనులతోనే హైదరాబాద్ ముంపు బారినుంచి బయటపడిందని చెప్పారు.రాష్ట్ర నిధులతోనే కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ పనులు చేపట్టి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపిందని తెలిపారు. 14 ప్రాంతాలు,175 కాలనీల్లోని నాలుగు లక్షల కుటుంబాలకు వరద ముంపు తప్పిందని చెప్పారు. సీఎం రేవంత్‌కు ఎస్ఎన్‌డీపీ అంటే తెలుసా? అని ప్రశ్నించారు. రేవంత్ పాలనలో మళ్లీ కరెంటు, నీటి కష్టాలు తప్పడం లేదని, 9 నెలల పాలనలో హైదరాబాద్‌కు కొత్తగా దక్కిందేమీ లేదని ఎద్దేవాచేశారు.

ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్న ప్రభుత్వం!

- **ఓడినవారితో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ సిగ్గుచేటు**
- **ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంటలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, సెప్టెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహా పోలీసు ఉన్నతాధికారుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానాలున్నాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించి సీబీఐ విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. మానకొండూర్ సీఐతో కరీంనగర్ సీపీ టెలికాన్ఫరెన్స్ మాట్లాడటం లేదని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి ఇంట్లోనే వెల్లడించడం ఫోన్ల ట్యాపింగ్ చేస్తున్నారనడానికి బలమైన ఉదాహరణగా పేర్కొన్నారు. పోలీసుల ఇంటర్నల్ విషయాలు ఎమ్మెల్యేకు ఎలా తెలిశాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు ఏం చేస్తున్నారు? ఏం మాట్లాడుతున్నారు? అనే విషయాలను ట్యాపింగ్ ద్వారా తెలుసుకుంటున్నదని ఆరోపించారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు నివాసంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మానకొండూర్ ఎమ్మెల్యే పోస్టింగులు ఇప్పించుకుంటే.. తనకూ ఇప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అర్హులందరికీ ఎందుకు చేయడంలేదని నిలదీశారు. సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యేలుగా ఓడిపోయిన నాయకులతో పంపిణీ చేయడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. నిధుల మంజూరు కోసం అవసరమైతే కోర్టు మెట్లెక్కుతానని స్పష్టంచేశారు.

ప్రైవేట్ టీచర్ల సంక్షేమ చట్టం తేవాలి

- **మాజీ ఎంపీ వినోద్‌కుమార్**

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ టీచర్ల కోసం సంక్షేమ చట్టం తేవాల్సిన అవసరం ఉన్నదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. 52 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే చదువుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయని గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు తమ పరిధిలో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకొని భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు లేని సమయంలో ఉన్న వసతులతోనే సేవలందించిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రైవేట్ టీచర్లకు చట్టం తేవాలని తాను ఎంపీగా ఉన్న సమయంలో ప్రైవేట్ బిల్లును పార్లమెంటులో పెట్టానని గుర్తుచేశారు. న్యాయవాదులు, భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం దేశంలో మొట్టమొదటి సారిగా సంక్షేమ చట్టం తెచ్చినట్టు తెలిపారు.

పార్లమెంట్‌లో ప్రైవేట్ టీచర్ల బిల్లు పెట్టాలి

- **ట్రస్మా మాజీ అధ్యక్షుడు శేఖర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రైవేట్ టీచర్ల సంక్షేమ బిల్లు ప్రవేశపెట్టాలని ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శేఖర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 60శాతం మంది విద్యార్థులకు తక్కువ ఫీజుతో ప్రైవేట్ స్కూళ్లలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లల్లో పనిచేస్తున్న టీచర్లు అరకొర వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రూ.10లక్షల ఆరోగ్య, జీవిత బీమా కల్పించాలని, తగిన వేతనం ఇవ్వాలని కోరారు.

కొణతం దిలీప్ విడుదల

కొణతం దిలీప్ అరెస్టును నిరసిస్తూ బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయానికి చేరుకున్న పార్టీ సీనియర్ నేతలు జగదీశ్‌రెడ్డి, బాల్క సుమన్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి తదితరులు

మొదటిపేజీ తరువాయి...

నోటీసులు ఇచ్చి వదిలిపెట్టారు. కాగా, సీసీఎస్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడం సహా అక్కడి తతంగాన్ని తన చిత్రీకరిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త నుంచి పోలీసులు సెల్‌ఫోన్ లాక్కున్నారు.

పోలీసులు ఏమంటున్నారంటే?

ఆసిఫాబాద్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను తెలుగు స్క్రైబ్ ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్టు చేశారని, అవి మత కలహాలను రెచ్చగొట్టేలా ఉండడంతో సుమోటోగా తీసుకుని దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. తెలుగు స్క్రైబ్ ట్విట్టర్ హ్యాండిల్‌ను ఆయన నిర్వహిస్తున్నట్టు తెలిసి నిర్బంధంలోకి తీసుకున్నట్టు చెప్పారు.

ఫిర్యాదు ఎవరు చేశారు?

దిలీప్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకోవడంపై అంతకుముందు మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎవరి ఫిర్యాదు ఆధారంగా ఆయనను అదుపులోకి తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమాధానాలు పొంతన లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే పోలీసులతో దౌర్జన్యానికి దిగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలపై సీఎం, మంత్రులు నిద్రావస్థలో ఉన్నారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయని, అలాంటి వాటిని కట్టడి చేసేందుకే ఈ తరహా నిర్బంధాలకు దిగుతున్నారని ఆరోపించారు. పోలీసులపై ఆధారపడి బతకాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. మాట్లాడితే ప్రజా ప్రభుత్వమంటున్నారని, కానీ ఇది పోలీసు రాజ్యమని విమర్శించారు. ఏ కారణం లేకుండా దిలీప్‌ను నిర్బంధించినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆధారాలుంటే చూపించండి

దిలీప్‌ను ఏ ఆధారంతో నిర్బంధంలోకి తీసుకున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఆధారాలు ఉంటే చూపించాలని కోరారు. కుటుంబ సభ్యులతోనూ మాట్లాడని వ్వకుండా గంటలపాటు నిర్బంధంలో పెట్టడం ఏంటని నిలదీశారు. తెలుగు స్క్రైబ్ ట్విట్టర్ హ్యాండిల్‌కు, దిలీప్‌కు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. మతకల్లోలాలను బీఆర్ఎస్ ఎన్నడూ ప్రమోట్ చేయలేదని పేర్కొన్నారు. బీజేపీ మాత్రం బహిరంగంగానే ఆ పని చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఐటీ సెల్‌కు దిలీప్ అపాయింట్ అయినట్టు లెటర్ ఏమైనా ఉన్నదా? అని ప్రశ్నించారు. సీఎం ఆదేశాలతోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. మతం పేరుతో చిచ్చు పెడుతున్న వారిని మాత్రం ముట్టుకోవడం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- **హైకోర్టు చీవాట్లు పెట్టినా బుద్ధి రాలే**

ప్రభుత్వ చేతకానితనాన్ని దిలీప్ కొంతకాలంగా ప్రశ్నిస్తుండడంతోనే ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని చూసినందుకు కొన్ని రోజుల క్రితం హైకోర్టు చీవాట్లు పెట్టినా ప్రభుత్వానికి బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతు నొక్కడమేనా ప్రజాపాలన? అని ప్రశ్నించారు. అక్రమ నిర్బంధాలతో పాలన కొనసాగించాలనుకోవడం భ్రమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారు పుట్టుకొస్తూనే ఉంటారని చెప్పారు. 9 నెలలుగా రాష్ట్రంలో వాక్ స్వాతంత్ర్యం లేదని విమర్శించారు.

- **నిరంకుశత్వానికి నిదర్శనం**

కొణతం దిలీప్ అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణలో కొనసాగుతున్న నిరంకుశత్వానికి ఇది నిదర్శనం. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా? కక్షపూరిత, ప్రతీకార చర్యలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు. ప్రజాసమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదు. - హరీశ్‌రావు

- **కాంగ్రెస్‌తో తెలంగాణ ఆగం**

పాలన చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నది. 9 నెలల పాలనతో తెలంగాణను కాంగ్రెస్ ఆగం చేసింది. రాష్ట్రంలో అప్రకటిత నిర్బంధం కొనసాగుతున్నది. - నిరంజన్ రెడ్డి

- **ఎమర్జెన్సీ రోజులు గుర్తొస్తున్నయ్**

దిలీప్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ నిర్బంధంలోకి తీసుకోవడం అమానుషం. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు ఎమర్జెన్సీని గుర్తుకు తెస్తున్నయ్. ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసినా ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటం.

- దేవీ ప్రసాద్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్

- **దిలీప్ అరెస్ట్ అక్రమం**

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతున్న దిలీప్‌ను నిర్బంధించడం అక్రమం. కేసు వివరాలు కూడా చెప్పకుండా అదుపులోకి తీసుకున్నారు. ప్రశ్నించే గొంతును ప్రభుత్వం నొక్కుతున్నది. ఇది ప్రజాపాలన కాదు.. నిరంకుశ పాలన.

-పల్లె రవికుమార్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్

- **నిర్బంధాలతో ఆపలేరు**

ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎత్తిచూపితే నిర్బంధించేస్తారా? ఇలాంటి వాటితో ప్రశ్నించే గొంతులు నొక్కలేరు.

-దూదిమెట్ల బాలరాజు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి

- **ప్రభుత్వం వేధిస్తున్నది**

దిలీప్ చేసిన నేరం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. ప్రజల పక్షాన ప్రశ్నించిన వారిని ప్రభుత్వం వేధిస్తున్నది. దిలీప్ కుటుంబానికి అండగా ఉంటాం.

- అనిల్, ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

- **సీఎం ఆఫీసులో ఎఫ్ఐఆర్**

కాంగ్రెస్ తప్పులను ఎత్తిచూపుతున్న దిలీప్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టింది. ఎలాంటి కారణం లేకుండా అయనను నిర్బంధించింది.రేవంత్ పాలనలో ఎఫ్ఐఆర్‌లు పోలీస్ స్టేషన్‌లో కాకుండా రేవంత్ కార్యాలయంలో తయారవుతున్నాయి.

-పడాల సతీశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ORSL® BEAT SILENT DEHYDRATION SERIES

ORSL®తో సైలెంట్ డీహైడ్రేషన్‌ను నివారించండి

INDIA'S NO.1 ELECTROLYTE DRINK

డీహైడ్రేషన్

సాధారణంగా పనిచేయుటకు శరీరానికి అవసరమయ్యేదాని కన్నా **ఎక్కువగా ద్రవాలు** మరియు నీటిని శరీరం **కోల్పోతున్నప్పుడు** డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఇది ద్రవాలను ఎక్కువగా కోల్పోవడం వల్లగాని లేదా తీసుకోవడం తగ్గిపోవడం వల్లగాని లేదా రెండువిధాలాగాని అయిఉండవచ్చును. ద్రవాలను కోల్పోవడం అనేది అయినపుడు దానికి కొంతపరిమాణంలో **ఎలెక్ట్రోలైట్స్ నష్టపోతాయి.**

సాధారణ శరీర పనితీరు కొరక ద్రవాలు మరియు ఎలెక్ట్రోలైట్స్ అవసరం ఉంది, వీటి నష్టం వల్ల క్రిటికల్‌గా మారవచ్చు. కావున మనం ద్రవాలను మరియు ఎలక్ట్రోలైట్లను స్థానభర్తీ చేయనట్లయితే డీహైడ్రేషన్‌కు గురవుతాం.

కనిపించే మరియు సైలెంట్ డీహైడ్రేషన్

నీళ్ళవిరేచనాలు, వికారం లేదా వాంతులు అవుతున్నప్పుడు శరీరం నుండి ద్రవాలు పోవడం, మనల్ని బలహీనపరుస్తుండటంతో మనకు డీహైడ్రేషన్ కనిపిస్తుంది. అయితే డీహైడ్రేషన్ పలు ఇతర పరిస్థితుల్లో సంభవించగలదు మరియు మనకు కనిపించకపోవచ్చును. సైలెంట్ డీహైడ్రేషన్ అనేది అనారోగ్యంతో ఉన్నపుడు మరియు రోజువారీ పరిస్థితుల్లోనూ కలుగవచ్చును. సైలెంట్ డీహైడ్రేషన్ గురించి మరింత తెల్సుకొనుటకు ఈ చిత్రాలను చూడండి.

డీహైడ్రేషన్‌ను అరికట్టడం

డీహైడ్రేషన్‌ను కట్టడి చేయుటకు **ద్ర**వాలను మరియు **ఎ**లక్ట్రోలైట్లను తిరిగి భర్తీ చేయవల్సిఉంటుంది. సైలెంట్ డీహైడ్రేషన్ సమయంలో డయేరియా కానీ డిహైడ్రేషన్ అయినప్పుడు ఇది సరిపోకపోవచ్చును మరియు వ్యక్తిని సాధారణ ఆరోగ్యస్థితికి తీసుకురావడానికి, **శ**క్తి కొరతలను పూరించుటకు శక్తిని తిరిగి భర్తీ చేయడం కూడా అవసరం కావచ్చును. సంక్షిప్తంగా చెప్పాలంటే సైలెంట్ డీహైడ్రేషన్‌కు **ద్ర**వాలు, **ఎ**లక్ట్రోలైట్లు మరియు **శ**క్తిని తిరిగి నింపడం అవసరమౌతాయి.

డీహైడ్రేషన్ సమయంలో మనసుకు తోచే మొదటి ఎంపిక **నీ**రు. అయితే డీహైడ్రేషన్‌ను అరికట్టడానికి నీరు ఒక్కటే సరిపోకపోవచ్చును, ఎందుకనగా శరీరంలో ద్రవాల సమతౌల్యాన్ని నిలిపేందుకు ఆవశ్యకమైన ఎలక్ట్రోలైట్లు అందులో కొరవడి ఉంటాయి.

డీహైడ్రేషన్: సందర్భాలు మరియు పరిష్కారాలు

కనిపించే డీహైడ్రేషన్	సైలెంట్ డీహైడ్రేషన్ (తేలికపాటి నుండి మితమైన డయేరియా కానీ డీహైడ్రేషన్)
నీళ్ళ విరేచనాలు మరియు నీళ్ళ విరేచనాల స్థితులు	జ్వరం, తీవ్రమైన వేడి వాతావరణం, శారీరకంగా అలసిపోవడం, ఉపవాసం, తలనొప్పి, కండరాలు పట్టేయడం
WHO ORS గా పేర్కొనబడినది	సైలెంట్ డీహైడ్రేషన్ విషయంలో **ఎలక్ట్రోలైట్ పానీయాలలో** శక్తి కలిగివుండటం చాలా ముఖ్యం, ఇవి తెలిసిన మోతాదులో ఎలెక్ట్రోలైట్స్ మరియు ఎనర్జీ ఇస్తాయి.

ORSL® ఇండియాలో రెడీ టు డ్రింక్ రూపంలోని ఎలక్ట్రోలైట్ పానీయాలలో అగ్రగామిగా నిలిచినది. ORSL® గత 20 ఏళ్ళుగా డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులతో సన్నిహితంగా పనిచేసి శాస్త్రీయంగా కోలుకోవడంలో ఫలితాలను పొందించినది, తద్వారా ప్రతి ఒక్కరు డయేరియా కాని డీహైడ్రేషన్‌ను గురైనా వేగంగా కోలుకోగలరు.